మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



### ముఖ చిత్ర గుర్తింపు ద్వారా

## సామాజిక పింఛన్లు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారులకు సెల్ ఫోన్లు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఇచ్చే సామాజిక పింఛన్లు ఇక నుండి ముఖ చిత్ర గుర్తింపు ద్వారా ఇవ్వనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన ఛాంబర్ లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల ద్వారా పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ముఖ చిత్ర గుర్తింపుకు 74 సెల్ ఫోన్లను కలెక్టర్ తన చేతుల మీదుగా అందజేశారు. వనపర్తి జిల్లాలో వృద్ధాప్య, ఒంటరి మహిళలకు, చేనేత తదితర సామాజిక పింఛన్లు మొత్తం 71 వేల పై చిలుకు మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకుంటుండగా దాదాపు సగం మందికి ప్రతి నెల నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండగా మిగిలిన 32 వేల మంది పింఛనుదారులకు165 గ్రామ పంచాయతీల్లో పోస్టాఫీసులలో పింఛను ఇస్తున్నారు. ఈ 165 గ్రామ పంచాయతీల్లో కొంత మంది పింఛనుదారులకు ఆధార్ కార్డు ప్రకారం వేలిముద్రల గుర్తింపు జరగక ఇబ్బందులు పడుతున్నారు. ఇక నుండి సెల్ ఫోన్ లో ప్రత్యేక యాప్ డౌన్లోడ్ చేసుకొని ముఖ చిత్ర గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేయనున్నారు. ఇక నుండి వేలి ముద్రల గుర్తింపు ఇబ్బంది లేకుండా ముఖ చిత్రం గుర్తింపు ద్వారా పోస్టాఫీసుల్లో పింఛన్లు ఇవ్వనున్నారు. దీనికోసం సోమవారం పోస్టాఫీస్ అధికారికి 74 ముఖ చిత్ర గుర్తింపు చేసే సెల్ ఫోన్లను కలెక్టర్ అందజేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం నుండి ప్రభాకర్, పోస్టాఫీస్ సిబ్బంది ఉన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

### బాల్యవివాహాల నిర్మూలన

## ప్రతి ఒక్కరి బాధ్యత

### నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిహెచ్ఈడబ్ల్యూ సమన్వయంతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలను రక్షి ద్దాం బాలికలను చదివిద్దాం అన్న నినాదాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు ఈ సందర్భంగా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు సిద్ధం చేసిన గోడపత్రికను కలెక్టర్ విడుదల చేశారు. బాలికా విద్య, లింగ సమానత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ సమస్యపై బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు శ్రీలత, కరిష్మ, సాయి, నర్సింహులు, అనిత, నరసింహ, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ విజేయంద్రబోయి

## మట్టి ప్రతిమలని ప్రతిష్టించాలి

### కలెక్టరేట్‌లో మట్టి గణపతులను

### పంపిణీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం (కలెక్టరేట్)లో వినాయక చవితి వేడుకను పురస్క రించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారుల కు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయ నిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతు లను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిర, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### 10 ఎకరాలకు.. 2 బస్తాల

## యూరియా..

### - జడ్చర్లలో అన్నదాతల ఆందోళన - మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



ఆందోళన చేస్తున్న రైతులు

**జడ్చర్ల, ఆగస్టు25, ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలో రైతు ఆగ్రోసేవ కేంద్రం ముందు రెండు మూడు రోజుల్లో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తూ బారులు తీరారు. రైతులకు సరిపడా యూరియా రాకపోవడం ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద గత వారం రోజులుగా క్యూలైన్‌లో నిలబడి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద రైతులు పెద్ద సంఖ్యలో రైతులు తరలి రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు లైన్లో నిలబెట్టి యూరియా ఇవ్వాల్సిన వస్తుందని చెబుతున్నారు. వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వరుస క్రమంలో నిలబెట్టి ఆధార్ కార్డు రెండు మాత్రమే బస్తాలు ఇవ్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆందోళనలకు దిగారు. గత వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని యూరియా స్టాక్ నిల్వ ఉండడం లేదని, కొన్ని బస్తారు రావడంతో సరిపోవడం లేదని చెబుతున్నారు. దీంతో చేసేదేమి లేక కార్యాలయం సిబ్బంది మిగిలిన రైతులకు టోకెన్లు ఇచ్చి పంపిస్తున్నారు. కొందరు రైతులకు ఇంతవరకు ఒక్క సంచి కూడా అందలేదని పేర్కొన్నారు. 10 ఎకరాలు సేద్యం చేసిన రైతులు రెండు సంచులు యూరియా ఇస్తే ఎలా సరిపోతుంది ఆవేదన వ్యక్తం చేశారు.

**రైతులకు బీఆర్ఎస్ మద్దతు..**

రైతుల ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. రైతు ఆగ్రో సేవా కేంద్రం వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ ఇబ్బందులు ఏర్పడలేదని కాంగ్రెస్ చెప్పినట్లుగానే మళ్లీ పాతరోజులు వచ్చాయంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలరు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్ గౌడ్, బండ్ల జ్యోతి, ఆలూరి శశికిరణ్, బుక్క మహేశ్, నాయకులు పాలాది రామ్మోహన్, బీకేఆర్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు

## రెస్క్యూ బోట్లు కీలకం

- గల్లంతైన వారిని వెతికే పనిలో రెస్క్యూ బోట్ల ప్రాధాన్యం...
- వరదలు, విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు సహాయహస్తం..
- ఆధునిక సాంకేతికతతో రెస్క్యూ బోట్ల రూపకల్పన..
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని కేసరి సముద్రం చెరువులో ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెస్క్యూ బోటును జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. రెస్క్యూ బోట్లు కేవలం ప్రాణా లను కాపాడటమే కాకుండా, విపత్తు సమయం లో ప్రజలకు భరోసాను కూడా కల్పిస్తాయని, రెస్క్యూ బోట్ అనేది నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయం చేయడానికి ఉపయోగప డుతుందని, ఒక ముఖ్యమైన సాధనమని నాగర్క ర్నూల్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో గల్లంతైన వారిని వెతకడం, నదులు, చెరువులు, భారీ వర్షాల సమయంలో ఎవరైనా గల్లంతైనప్పుడు, రెస్క్యూ బోట్లు వారిని త్వరగా కనుగొనడానికి సహాయ పడతాయిని, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించ డం, వరదలు, పడవ ప్రమాదాలు లేదా ఇతర విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగపడతా యని జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రెస్క్యూబోట్లలో ప్రథమ చికిత్స కొరకు వైద్య పరి కరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రెస్క్యూ బోట్లలో సామాగ్రిని తరలించడంతోపా టు ఆహారం, మందులు మరియు ఇతర అత్యవ సర సామాగ్రిని వరద ప్రభావిత ప్రాంతాలకు లే దా చేరుకోలేని ప్రదేశాలకు తరలించడానికి ఉప యోగపడతాయి. వేగవంతమైన సహాయం అందిం చడంలో, నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు రె స్క్యూబోట్లు వేగంగా సంఘటనా స్థలానికి చేరు కొని ప్రాణాలను కాపాడటానికి సహాయపడతా యని కలెక్టర్ పేర్కొన్నారు. రెస్క్యూ బోట్లు కష్టమై న పరిస్థితులలో పని చేయడం, వరదలు, అలలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు వంటి క్లిష్ట పరిస్థితు లలో కూడా సమర్థవంతంగా పనిచేస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెస్క్యూ బోట్లు ఆధునిక సాం కేతికతతో, భద్రతతో రూపొందించబడుతాయని, ఇది రెస్క్యూ ఆపరేషన్లను సురక్షితంగా నిర్వహిం చడానికి తోడ్పడుతుందని, ఇటీవల జిల్లాలో భారీ వర్షాల సమయంలో పోలీస్ రెవెన్యూ శాఖల తీరును కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఆపద సమయంలో మెరుగైన సేవలు వినియోగించుకునేందుకు నేడు కేసరి సముద్రం లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోటును ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా వివరించారు.



కేసరి సముద్రంలో రెస్క్యూ బోట్లలో ప్రయాణం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ డీకే అరుణ

### హామీలు అమలు చేయలేకే..

## ఆరోపణలు

- రేవంత్‌రెడ్డి, మీనాక్షి మధ్య నలిగిపోతున్న మహేశ్‌కుమార్
- తెలంగాణలో దొంగ ఓట్ల లెక్కలు తేల్చండి
- కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయండి
- మీడియాతో ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25, ప్రభాతవార్త :** టీపీసీసీ అధ్య క్షుడు మహేష్ కుమార్‌కు మతి భ్రమించి, అధికారహంకారంతో మాట్లాడుతున్నారని ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు. వాళ్లకు దమ్ముంటే తెలంగాణాలో దొంగ ఓట్లను తేల్చాలని అప్పుడు దొంగ లేవరో.. దోషులవరో తేలిపోతుందని సవాలు - మిగతా4లో..

## 56 మీసేవ కేంద్రాలపై చర్యలు

### అధిక వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించం

### మీసేవ నిర్వాహకులపై అదనపు కలెక్టర్ పి.అమరేందర్ సీరియస్



మీ సేవ నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అమరేందర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** జిల్లాలో జిల్లా ఏర్పడ్డ ప్పటినుండి ఇప్పటివరకు అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయిన 56 మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్ట ర్ పి అమరేందర్ తెలిపారు. సోమ వారం కలెక్టరేట్‌లోని సమావేశ మం దిరంలో జిల్లాలోని 128 మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా పని చేయాల్సిన మీసేవ కేంద్రా లు నిబంధనలు అతిక్రమించి రైతులు, ప్రజలు, విద్యార్థుల నుంచి అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆవిర్భాషించినప్పటి నుండి నిబంధ నలకు విరుద్ధంగా 56 మీసేవ కేంద్రాల నిర్వాహకులు అధిక వసూళ్ల కు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయ్యిందని పేర్కొన్నారు. కొన్ని కేంద్రా లు తప్పుడు ధ్రువ పత్రాలను సమర్పించి అధికవ సూళ్లకు పాల్పడు తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. జిల్లాలో 26 ఆధార్ కేంద్రాలు ఉన్నాయని, మరిన్ని ఆధార్ కేంద్రాలు నెలకొల్పేందుకు మీ సేవల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు తెలిపారు. ఎక్కడైనా తప్పు డు ధ్రువపత్రాలు జారీచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఈ డిస్ట్రిక్ మేనేజరు నరేష్, మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెకు తాగునీరు అందించాలి

- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి..
- తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు
- విధుల్లో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

4

## పరిశుభ్రత పాటించాలి

- డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- దోమల వల్లే విష జ్వరాలు
- ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ విజయేందిర బోయి

## రెండు చోట్ల రెండు విధాలుగా..

- డయాగ్నొస్టిక్ సెంటర్ల రిపోర్టులు..
- ఆందోళన చెందుతున్న వ్యాధిగ్రస్తులు..
- జడ్చర్లలో అన్నపూర్ణ జయ డయాగ్నొస్టిక్ సెంటర్ సెంటర్ నిర్వాహకుడికి నోటీసులు

**జడ్చర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త :** డయాగ్నొస్టిక్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టారీతిగా రిపోర్టులు తయారు చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. సోమవారం జడ్చర్ల మున్సిపాలి టీలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ యూరాలజీ జయ డయాగ్నస్టిక్ సెంటర్లో ఇదే రకమైన పరిస్థితి వెలుగులోకి వచ్చింది. మిడ్జిల్ మండ లానికి చెందిన ఓ బాధితుడు రెండు రోజుల క్రితం ఎస్ జి పి పరీక్ష చేపించుకోగా 4,9 ఫలి తం వస్తే 1649 ఉన్నట్లు రిపోర్టు ఇచ్చారు. షుగర్ నిర్ధారణ కొరకు రక్త పరీక్ష చేయించుకో గా ఆర్‌బీఎస్ 210ఉన్నట్లు రిపోర్టు ఇచ్చారు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు మరోచో ట పరీక్షలు చేయించుకోగా షుగర్ 120ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో బాధితుడు అన్నపూ ర్ణ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న జయ డయాగ్న స్టిక్ సెంటర్ వద్ద చేరుకొని ఇదేంటని నిలదీయ గా తమ డయాగ్నెట్ సెంటర్లోని ఆపరేటర్ల ద్వారా తప్పు జరిగిందని ఎస్‌జిపి పరీక్షలో 49 బదులు 1649అని పొరపాటున ఏసారని షుగ ర్ పరీక్షలో కూడా పొరపాటు జరిగిందని ఆసుపత్రి యజమాన్యం బాధితులకు క్షమాపణ లు చెప్పింది. ఇదే దయాగ్నస్టిక్ సెంటర్లో గతం లో కూడా పలువురికి తప్పుడు రిపోర్టులు ఇచ్చా రని దీనితో బాధితులు తీవ్ర మానసిక ఇబ్బం దులకు గురయ్యారని పలువురు ఆరోపించారు. ఈ విషయంపై ఫిర్యాదు అందుకున్న జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో మంజుల సోమవారం సాయంత్రం జయ దయాగ్నస్టిక్ సెంటర్ వద్ద చేరుకొని విచారణ చేపట్టగా తమ ఆత్పత్రి సిబ్బంది ద్వారానే తప్పు జరిగిందని ఆస్పత్రి వైద్యుడు అరుణ్ కుమార్ తెలిపారు. దవాఖాన నిర్వహణ దయాగ్నస్టిక్ తప్పుడు నివేదికలపై డిప్యూటీ డిఎంహెచ్ మంజుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి ఇలాంటి ఘటనలు జరిగితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటనపై ఆసుపత్రి నిర్వాహకులకు డాక్టర్ అరుణ్ కుమార్ కు నోటీసులు జారీ చేశారు.

**నాలుగు ప్రైవేట్ క్లినిక్ సీజ్**

**మహమ్మదాబాద్ లో ప్రైవేట్ క్లినిక్ నిర్వాహకుల ఇష్టారాజ్యం**

అధికారుల తనిఖీలతో నిజాలు వెలుగులోకి..

**మహమ్మదాబాద్ , ఆగస్టు 25 ప్రభాతవార్త:** కొందరు ప్రైవేట్ క్లినిక్ , ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అని వివిధ రకాల పేర్లు పెట్టి వచ్చి రాని వైద్యంతో రోగుల ప్రాణాలతో చెలగాటమా డుతూ అందిన కాడికి దోచుకుంటున్నారు. అయితే జిల్లా వైద్యశాఖ ఈమేరకు అప్రమ త్తమైంది. మహమ్మదాబాద్ మండలంలో సోమ వారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. మహ మ్మదాబాద్‌లో అర్హతకు మించి వైద్యం చేస్తున్న నాలుగు ప్రైవేట్ క్లినిక్లను సీట్ చేసినట్లు జిల్లా మాస్ మీడియా అధికారిని మంజుల తెలిపారు. ఈ మేరకు సోమవారం అధికారులతో కలిసి అమీ క్షేత్రస్థాయిలో క్లినిక్ లను తనిఖీ చేశారు. తనిఖీల్లో కనీస నిబంధనలు పాటించకుండా అవసరానికి మించి వైద్యం చేస్తున్న సత్యనారాయణరెడ్డి, రహీం, శ్రీనివాసులు, బాల్ రెడ్డి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను సీజ్ చేశారు. తమ పరిమితికి మించి ఎవరైనా వైద్యం చేసిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## స్వల్పంగా తగ్గిన వరద

### - జూరాల 26గేట్లు.. శ్రీశైలం 9గేట్ల ద్వారా నీటి విడుదల

### - కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. కృష్ణమ్మ ఉగ్రరూపం చూపిస్తున్నది. కర్ణాటక లోకి ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలు నిండుకుంలను తలపిస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. జలాశయానికి 2,98,000 ఇన్‌ఫ్లో నమోదు కాగా, 26గేట్లు ఎత్తి దిగువకు 2,67,527క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.148టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 820, కుడి కాలువకు 680, సమాంతర కాలువకు 750, భీమీ లిఫ్ట్ -2కు 750 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా అవుట్‌ఫ్లో 2,69,670క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.

**881అడుగులకు చేరిన శ్రీశైలం**

శ్రీశైలం డ్యాం నిండుకుండను తలపిస్తున్నది. గత నాలుగు రోజులుగా 10గేట్ల ద్వారా నిరంతరంగా దిగువకు నీటిని విడుదల చేస్తుండగా సోమవారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు 9గేట్లను 10అడుగులు మేర ఎత్తి నీటి విడుదల చేశారు. డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 881.90అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 198.3623 టీఎంసీలకు -మిగతా2లో..





మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

## రూ.175 కోట్లతో 3500 ఇందిరమ్మ ఇండ్లు

**మక్తల్ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మక్తల్ మండలంలోని5 గ్రామాల్లో 78 మంది లబ్ధిదారుల కు ప్రొసీడింగ్స్ మంత్రి వాకిటి శ్రీహరి అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరూ రూపాయి ఖర్చు పెట్టనవసరం లేకుండా, సింగిల్ ఛాయ్ సైతం తెపించాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా 5 లక్షల రూపాయలు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లకు కేటాయిస్తోందని, లబ్దిదారులు త్వరగా ఇండ్లు కట్టుకొని, నాలుగు విడతల్లో 5 లక్షల రూపాయలు తీసుకోవాలని రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడా, యువజన మత్స్య శాఖామంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. మఖ్తల్ మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలో 19 మంది, కాట్రేవ్ పల్లి గ్రామంలో 26, ఖానాపూర్ గ్రామంలో 12 మంది, రుద్రసముద్రం గ్రామంలో 11 మంది, పారేవుల గ్రామంలో 10 మంది లబ్ధిదారులకు మొత్తం 5 గ్రామాల్లో 78 మంది లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను మంత్రి డా. వాకిటి శ్రీహరి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ లబ్దిదారులు త్వరగా ఇండ్లు కట్టుకోవాలని, రెండో విడతలో మరికొన్ని ఇండ్లను సైతం కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై గిట్టని వారు లేని పోని ప్రచారం చేస్తారని, అలాంటి వాటిని -మిగతా2లో..

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి, ఆగస్టు25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, నాయకులు కొండూరు గోవర్దన్, విజయ్‌గౌడ్, సూర్య ప్రకాష్‌రావు, బాలయ్య, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తర్నికల్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు సురేష్‌గౌడ్, రుక్మదిన్, గుండయ్య నాయక్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను పలువురు నాయకులు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**కల్వకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా విస్మరించిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ ఇబ్రాహీంకు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా, ఇతర రసాయన ఎరువుల కొరత రైతులను తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టేసిందన్నారు. రైతులకు ఎరువులు సమయానికి అందకపోవడం వల్ల పంటనష్టాలు తప్పడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన వ్యూహంతో ముందుకొచ్చి ఎరువుల సరఫరా నిరవధికంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూఅధికారి ఈ విషయాన్ని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కృష్ణగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బొడ నరసింహ, పట్టణ అధ్యక్షులు బాబిదేవ్,మాజీ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, మైనార్టీ మోర్చారాష్ట్ర నాయకులు రహ్మతుల్లా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ గంగాధర్ చారి, మండల ప్రధాన కార్యదర్శులు బచ్చలకూర శ్రీశైలం,శ్రీను ముదిరాజ్, నాపశివ, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, రాజశేఖర్, పానుగంటి శివ, మంద రాజురెడ్డి, లింగారెడ్డి, నాగరాజు, సురేష్‌గౌడ్, వెంకటేష్, వినయ్‌రెడ్డి, ఆంజనేయులు, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ




స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అవోపా అధ్యక్షులు మలిపెద్ది శంకర్ పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 160 మంది విద్యార్థులకు కల్వకుర్తి అవోపా అధ్యక్షులు పాపిశెట్టి సతీష్ గుప్త ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అవోపా అధ్యక్షులు మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి రావాలంటే విద్య చాలా అవసరమని, మీరందరూ బాగా కష్టపడి చదివి సమాజా నికి, తల్లిదండ్రులకు మరియు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు.అదే విధంగాఈ కార్యక్రమానికి రాష్ట్ర అవోపా ట్రెజరర్ కందికొండ శ్రీనివాస్, రాష్ట్ర అవోపా ఉపాధ్యక్షులు వీరబొమ్ముర‌మేష్, ప్రధానకార్యదర్శి యాద శోభన్ బాబు, ఆర్థిక కార్యదర్శి బిళ్ళకంటి వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు స్తంభాద్రి నర్సింహులు గుప్తాపాలుట్ల జంగయ్య, వాడకట్టు మధుసూదన్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహంగీర్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్వశ్రీను, ఉపాధ్యాయురాలు ప్రసన్న,రజిత,తిరుపతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు

**అలంపూర్ ఆగస్టు25, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల తాహసిల్దార్ ఆఫీస్ ముందు రేషన్ డీలర్ల సంఘం నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకుఐదు (5) నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయాలని తాసిల్దార్ మంజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలంపూర్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం రేషన్ షాపు డీలర్లకు ఇచ్చే కమిషన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా కమిషన్ ఇస్తామన్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా గత ఐదు నెలల నుండి డీలర్లకు చానా ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ నెలల వారిగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జూన్ జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదని ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలంపూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోనేరు మద్దిలేటి, రేలంపాడు నరసింహ, క్యాతూర్ నరసింహ, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు ముమ్మరం

■ బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి



ఆత్మకూరులో అదనపగది నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి, మండల విద్యాధికారి బాలరాజు

**ఆత్మకూర్ ఆగస్టు 25,ప్రభాతవార్త:** మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఎంపీ నీతులతో మొత్తం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పీఎం శ్రీపాఠశాలకు ఎంపీ నిధులతో 35 లక్షల రూపాయలు వెచ్చించి పాఠశాలకు అదనపు గది నిర్మాణం విద్యార్థిని విద్యార్థులకు అధునాతనమైన పరికరాలను అందించేందుకు నిధులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఎంపీ నిధులతో కొనుగోలు చేయనున్న అధునాతనమైన పరికరాలనువిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకుగాను అదనపుగా నిర్మాణం చేపట్టేందుకు పట్టణంలోని కన్యకా పరమేశ్వర అమ్మవారి ఆలయ సమీపంలో గల ప్రభుత్వ పాఠశాలలో స్థలాన్ని సోమవారం రోజు ఆయన స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీకే అరుణమ్మ మక్తల్ నియోజకవర్గం లో పని అభివృద్ధి పనులు ప్రారంభించేందుకుగాను అడిగిన వెంటనే నిధులను మంజూరు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలతో పాటుగా ఆయా గ్రామాలలో రహదారుల నిర్మాణం మరియు సిసి రోడ్ల నిర్మాణానికి నివేదికలు తయారుచేసి ప్రతిపాదనలు పంపిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు స్థానిక అధికారులు తోడ్పాటు అందించాలని లేనిపక్షంలో అభివృద్ధి పనులు కుంటుపడే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు ఆయన వెంబడి స్థానిక బిజెపి నాయకులు అశోక్ భూపాల్ యాదవ్, తమలి విజయ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్‌గౌడ్, బిజెపి నాయకులు మండల సూరి,బాలకృష్ణ, తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు పరచాలి



వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**జడ్చర్ల ఆగస్టు 25, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జడ్చర్ల మండల అధ్యక్షుడు యట రామ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి రెండు సంవత్సరములు కావస్తున్న..ఎన్నికల సమయంలో 420 హామీలను ఇచ్చి ఆరు గ్యారంటీలు ఇచ్చి ఇప్పటివరకు ఆరు గ్యారెంటీలను సమకూర్చలేని స్థితిలో కాంగ్రెస్ ఉన్నట్లు మండల అధ్య క్షుడు రామకృష్ణ హెచ్చరించారు. వెంటనే ఆరు గ్యారెంటీలు పింఛన్లు అమలు చేయకపోతే భారీ ఎత్తులో నిరసనలు ధర్నాలు చేపడతామని మండల అధ్యక్షుడు రామకృష్ణ హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ ఎడ్ల బలవర్ధన్‌గౌడ్, మండల ఇన్చార్జ్ సామల నర్సింలు, మండల మాజీ అధ్యక్షులు రమేష్ జి,మండల ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్య దర్శిశేఖర్,ముదిరాజ్ మండల ప్రధానకార్యదర్శి చర్లపల్లి మల్లేష్‌యాదవ్,ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నరేష్‌ముదిరాజ్ ఉపాధ్యక్షులు కాశన్న,రమేష్ ,తిరుపతి ,మోహన్ నాయక్, శివ ముదిరాజ్ లింగంబూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పింఛన్‌రాని మహిళలు పాల్గొన్నారు.

## రెండు బస్తాలు దక్కాలంటే పొద్దస్తమానం పడి కాపులు

- యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం
- యూరియా సరఫరా చేసే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టం: బిఆర్ఎస్ నాయకులు



యూరియా సరఫరా చేయాలని ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

**ఆత్మకూర్ ఆగస్టు 25,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన మేర యూరియా సరఫరా చేసే వరకు రైతుల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు శివరంజని తదితరులు డిమాండ్ చేశారు. రైతుల పక్షాన మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పోరాడుతూ యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేయగా అందుకు బదులుగా కాంగ్రెస్ నాయకులు మాత్రంయూరియా సరఫరా చేయకుండా మాజీ ఎమ్మెల్యేపై అవాకులు మరియు చవాకులు పేలడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నిం చారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ మరియు రామన్పాడు బ్యాలెన్స్ రిజర్వాయర్ ఆయ కట్టు రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేసినప్పటికీ యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని ఒక రైతుకు రెండు బస్తాల యూరి యా దక్కాలంటే పొద్దస్తమానం సింగిల్ విండో కార్యాలయాల వద్ద పడి కాపులు కాయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత అవసరాల కోసం పార్టీలు మారే నాయకుల సైతం ఈ రోజు కాంగ్రెస్ పార్టీ పక్షాన మాట్లాడడం వారి విద్యుత్కే వదిలేస్తున్నామని వారుదిప్పి పొడిచారు. పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అనం తరం సింగిల్ విండో కార్యాలయం వద్ద 600 బస్తాల యూరియా వచ్చిన విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు కొద్దిసేపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రైతులకు టోకెన్లు ఇప్పించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు జానకి రాములు, రామకృష్ణ, శేఖర్,శిరీష లింగం, సోంబాబు, రియాజ్ అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో సమస్యలపై పోరాడుతాం

జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు



మాట్లాడుతున్న వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు

**వనపర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** జనసేన పార్టీని వనపర్తి నియోజకవర్గంలో గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి జన సైనికులు, నాయకులు సిద్ధం కావాలని జనసేన పార్టీ నియోజవర్గ స్థాయి సమావేశంలో వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్లో నియోజకవర్గ స్థాయి మండలాధ్యక్షులతో జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో మండల నాయకులు అందరూ గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులను ముందువుంచి స్థానిక సమస్యలపై గళం ఎత్తాలని, గ్రామాల్లోని ప్రజల దృష్టిలో జనసేన బలంగా నిలిచే ప్రయత్నం ఇకనుంచి మరింత శ్రమపడి నియోజకవర్గ మండల నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఒక ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక సిద్ధంగా ఉందని జన సైనికుల ఓటు బ్యాంకు స్థానిక ఎన్నికల్లో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో. వనపర్తి మండల అధ్యక్షుడు మచ్చ ఉత్తేజ్,పట్టణ అధ్యక్షులు సురేష్‌యాదవ్, పెద్దమందడి అధ్యక్షులు మద్దిలేటి, రేవల్లి మండల అధ్యక్షుడు కె.విజయ్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న పెబ్బేరు మండల డీలర్లు

**పెబ్బేరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు అంటే ఐదు (5) నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయాలని సోమవారం స్థానిక తహసిల్దార్ మురళి గౌడ్‌కు వినతి పత్రంఅందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని. ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్, మే నెలలవారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2025 జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7నుండి రాత్రి10 గం.వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు. ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమచేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులపాలయ్యారనికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్‌ను వేరు వేరుగా కాకుండా,పాత పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకే సారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని రిపేర్ మండల రేషన్ డీలర్లు కోరారు.

## హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేయండి

- టిడబ్ల్యూజేజేయు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి

**మాగనూర్, ఆగస్టు25 ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో టీయూడబ్ల్యుజేజేయు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే హెల్త్ క్యాంప్‌ను ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉమ్మడి మాగనూర్ మండలాల జర్నలిస్టులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రి మలక్ పేట్ వైద్య బృందం కార్డియాలజి, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ విభాగాలతో పాటు బిపి, షుగర్, ఈసీజీ,టుడి ఎకో తదితర సర్వీసులు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్టుతో పాటు కుటుంబ సభ్యులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా,రాష్ట్ర నాయకులను జర్నలిస్టులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే నాయకులు శివకుమార్, రఘు గణప, గురు ప్రసాద్, రాజేష్, సంజీవ్ ప్రకాష్, సురేష్, ప్రహద్ రెడ్డితో పాటు జర్నలిస్టు మిత్రులు ఉన్నారు.

## బీటెక్‌లో ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్

**మద్దూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ బీటెక్లో ప్రవేశాలకై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. టీజీఈఏపీ సెట్ అర్హత సాధించిన వారు ప్రాసెసింగ్ ఫీజు రూ.1300 అర్హత పొందని వారు రూ.2100 చెల్లించాలని తెలిపారు. ఈనెల 26 నుంచి 29 వరకు విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్‌తో హాజరవ్వాలన్నారు. ఇతర వివరాలకు 63014 44576, 9949931066 ఫోన్ చెయాలని పేర్కొన్నారు.

## చదువు మధ్యలో ఆపేసిన యువతీ యువకులకు సువర్ణ అవకాశం

**రాజాపూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** పాఠశాలకు వెళ్లే అవకాశం లేక పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ చదవని వాళ్ల తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో పరీక్షలు వ్రాయుటకు అవకాశం కలదని రాజాపూర్ మండల విద్యాధికారి సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాజాపూర్ మండలం తిరుమలాపూర్ హైస్కూల్ లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ మంజూరు అయిందని ఆయన తెలిపారు. ఇందుకుగాను సెంటర్ నెంబర్‌ను కూడా 252308 ప్రకటించినట్టు పేర్కొన్నారు.ఈ చివరి రెండు రోజులే అవకాశం ఉందని, మరిన్ని వివరాలకు 97053 45919 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా మండల విద్యాధికారి సుధాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఏఐయుకెఎస్ మహాసభకు భారీగా బయలుదేరిన రైతులు

**ఊట్కూర్,ఆగస్టు 25 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకెఎస్) రాష్ట్ర మహాసభలకు ఊట్కూరు మండల పరిధిలోని పులిమామిడి, బిజ్వార్, అవుసలోనిపల్లి, పెద్దపొర్ల, చిన్నపొర్ల, ఎడవెల్లి, పగిడిమారి,అమీన్పుర్, పెద్దజట్రం, కొత్తపల్లి గ్రామాల నుండి రైతులు, కూలీలు భారీగా తరలివెళ్లారు.సోమవారం ఉదయం నుండి వాహనాలపైరైతులు బయలుదేరి,మహాసభలో మొదటి రోజు నిర్వహించే రైతు ర్యాలీ, బహిరంగ సభల్లో పాల్గొన్నారు. రైతాంగ సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలను ప్రతిపాదించేందుకు ఈ మహాసభలు కీలకమని నాయకులు పేర్కొన్నారు. సమావేశానికి జిల్లాఉపాధ్యక్షుడు జి. వెంకట్‌రెడ్డి, బీ.చంద్రాములు, జిల్లా అధ్యక్షులు సలీమ్,ఎలుకోటిచెన్నప్ప,సహాయ కార్యదర్శి కి.మల్లేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, శారద శ్రీఅంజప్ప, చిన్న బాలు,ఓబ్లపూర్ హన్మంతుతదితరుల నేతృత్వం వహించారు.

## విద్యుదాఘాతానికి రైతు మృతి

**అచ్చంపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం బొల్గట్‌పల్లికి చెందిన స్వాములు (50) తన వ్యవసాయ పొలంలో విద్యుదాఘాతానికి గురై ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని బంధువుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రోజువారి మాదిరిగా స్వాములు ఆదివారం రాత్రి వ్యవసాయ పొలంలోకి వెళ్లాడని, బోరు మోటర్ స్టార్ట్ చేసేందుకు వెళ్లగాషార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం తెల్ల వారుజామున ఇంటికి చేరుకోక పోవడంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలానికి వెళ్లి చూడగా విగతా జీవుడై మృతి చెంది కనిపించడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడికి భార్య చక్రి, కుమారుడు రాములు, కుమార్తె ఉన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**ఊట్కూరు, ఆగస్టు25 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు మాత్రమే ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బీఎస్పీ నాయకులు కొక్కు గౌతమ్ అన్నారు. ప్రభుత్వ నిబంధనలో ఉన్నా కూడా ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ కమిటీ పేరుతో ఉన్న రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు గురై ఇందిరమ్మ ఇండ్లను కొందరు అర్హత లేని వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారు.దీనివల్ల నిజమైన నిరుపేద అర్హులకు అన్యాయం జరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ ఇందిరమ్మ ఇళ్లపై విచారణ జరిపి నిజమైన అర్హులకు ఇళ్లను కేటాయించాలని జిల్లా సబ్ కలెక్టర్ సంచిత గంగ్వార్‌కి బీఎస్పీ నాయకులు కొక్కు గౌతమ్‌విజ్ఞప్తి చేసినా ఇంతవరకు విచారణ జరగలేదు. ఇప్పటికైనా ఊట్కూరు ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇండ్లపై విచారణ జరిపించాలని అలాగే నారాయణపేట జిల్లాలో ఉన్న అన్ని మండలాలు, గ్రామాలలో ఇదే విధంగా విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బిఎస్పి నాయకులు కొక్కు గౌతమ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**ధన్వాడ, ఆగస్టు25 ప్రభాతవార్త:** సోమవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో కొండాపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాల చౌరస్తా దగ్గర టీఎస్ 12 యుసి 4986 నెంబర్ గల టిప్పర్‌ను ధన్వాడ పోలీస్ సిబ్బంది పిసి తిరుమలేష్ గౌడ్, హెచ్ జి తిరుపతిరెడ్డి అట్టి టిప్పర్‌ని ఆపి తనిఖీ చేశారు. ఇసుకతో నింపబడి ఉన్న కారణంగా టిప్పర్ డ్రైవర్ ను ఇసుకను తరలించడానికి ఏమైనా ప్రభుత్వ అనుమతి పత్రాలు ఉన్నాయా అని అడగగా, అతని దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేవు అని తెలిపారు. ఇసుకను కోయిలకొండ వాగు నుంచి అక్రమంగా నింపుకొని ధన్వాడ మండల పరిధిలో అమ్ముటకు వచ్చినట్లు తెలిపారు. డ్రైవర్‌ను ఇసుక టిప్పర్‌ను ధన్వాడ పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్ : పసుల నారాయణ తండ్రి చెన్నప్ప, ఓనర్ : ప్రభాకర్ తండ్రితిరుమలయ్యల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ మండల పరిధిలో పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతదని ఎస్ఐ హెచ్చరించారు.



మట్టి విగ్రహాలను అందజేస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ శంకర్

## మట్టి విగ్రహాలను అందజేసిన కమిషనర్

**అలంపూర్ ఆగస్టు25, ప్రభతవార్త:** పర్యావరణాన్ని కాపాడుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని అలంపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ అన్నారు. సోమవారం రోజు పాత మున్సిపాలిటీ కార్యాలయంలో మట్టి విగ్రహాలను మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వచ్చే వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి ప్రతి ఒక్కరు మున్సిపల్ సిబ్బంది మట్టి విగ్రహాలని వాడాలని తెలియజేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి

- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



ఫిర్యాదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

**నారాయణపేట, ఆగస్టు25 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 పిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. 1 ఎస్సీ, ఎస్టీ కేసు,1 పోక్సో కేసు,1 ఆర్థిక సమస్యకు సంబంధించినది 1 హరాజ్మెంట్ కేసు,4 భూతగాదాకు సంబంధించినవి 2కుటుంబ కలహాలకు సంబంధించినవి అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడమే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అధికారులకుసూచించారు.భూతగాదాలకు సంబంధించిన కేసులను రెవెన్యూ అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అలాగే, పోలీస్ స్టేషన్ లేదా ఎస్పీ కార్యాలయానికి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారు మధ్యవర్తులు లేకుండా బాధితులు మాత్రమే రావాలని ఎస్పీ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

**అచ్చంపేట, ఆగస్టు25 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలం రోజురోజుకీ పెరుగుతోంది. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో అచ్చంపేట మండలం గుంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 మంది అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈ చేరికలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.గతంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కష్టాలనుఅర్థం చేసుకొని అనేక హామీలను నెరవేరు స్తోందని ఈ సందర్భంగా కొత్తగా చేరిన నాయకులు అన్నారు. అచ్చంపేట ప్రజలుకాంగ్రెస్ పార్టీ పాలనను ఎంతగానో ఆదరిస్తు న్నారని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయిని పేర్కొన్నారు. ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు వెళ్తుందని అన్నారు.

## ఉపాధి పొందేందుకు యువకులకు అవకాశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బ్రహ్మచారి

**వంగూరు, ఆగస్టు25 ప్రభాతవార్త:** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వము ఇచ్చే శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకుని ఉపాధి పొందుటకు ఇది గొప్ప అవకాశమని ఎంపీడీవో బ్రహ్మచారి అన్నారు.సోమవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ, ఉపాధి గురించి మోటివేషన్ చేయుటకై మండలపరిషత్ అభివృద్ధి అధికారి బ్రహ్మచారి అధ్యక్షతన యువతీ యువకులకుగ్రామపంచాయతీ భవనంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రాఘవేందర్‌సింగ్ ఆనాటి ఐటిఐ స్థానాల్లో ఇప్పుడు ఏటిసి వినోతనముగా ఆధునీకరణ చేసి ఏటీసీ మార్చబడ్డాయని తెలిపారు. ఏటీసీ కల్వకుర్తి ప్రిన్సిపాల్ జయమ్మ, ఏటిసి మున్ననూర్ ప్రిన్సిపాల్ ఎస్పీ లక్ష్మణ్‌స్వామి, డిఎల్పిఒ నర్సిరెడ్డిలు పాల్గొన్నారు. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ ప్రాసెస్, 2) ఇండస్ట్రియల్ రోబోటిక్ అండ్ డిజిటల్,3) ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 4) వర్చ్యువల్ అనాలసిస్ అండ్ డిజైనర్, 5) మ్యాచింగ్ టెక్నీషియన్, 6) మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ వీటికి మొదటి మూడు కోర్స్‌లకు శిక్షణా కాలము ఒక సంవత్సరము తర్వాత మూడు కోర్సులకు రెండు సంవత్సరాల శిక్షణ కాలము ఉంటుందని తెలిపారు. శిక్షణా కాలపు పూర్తైన అభ్యర్థులకు వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్ ఇప్పించబడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి కిషన్, మాజీ డిప్యూటీ సర్పంచి వేమారెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతాలు,కొండారెడ్డిపల్లి గ్రామ నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు



**ఊట్కూర్, ఆగస్టు 25 ప్రభాత వార్త: ఊట్కూరు** మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తా వద్ద అటుగా వచ్చిన వానరంపై వీధి శునకాలు ఒక్క సారిగా దాడి చేశాయి. పలువు రు చూసి ఆపే ప్రయత్నం చేసినప్పటికీ వానరం మృతి చెందింది. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది,ఏబీవీపీ నాయకులు కలిసి వానరానికి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రతి పల్లెకు తాగునీరు అందించాలి

■ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి ■ తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

■ విధుల్లో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**వంగూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పథకం క్రింద నియో జకవర్గంలోని ప్రతి పల్లెకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అవకత వకలకు చోటు లేకుండా అధికారులు అప్రమ త్తమై చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అచ్చంపేట డివిజన్ మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మాటాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. మిషన్ భగీరథ, రూరల్ నీటిసరఫరా అధికారులు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేయాలని, నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకో వాలన్నారు. గత వారం రోజులనుండి కురిసిన భారీవర్షాలకు ఎక్కడైనా పైపులు మరమ్మతుకు వస్తే, నీరు కలుషితం అవుతున్న సంఘటనలు జరిగితే వెంటనే చర్యలు చేపట్టి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి తాగునీటి సరఫరా విషయంలో తగుచర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యం వహించి త్రాగునీటి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు డీఈ, ఏఈలు అధికారులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించాలి

◆ డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

◆ దోమల వల్లే విష జ్వరాలు ◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25 ప్రభాతవార్త:** పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి అనంతరం సీజనల్ వ్యాధులు వ్యాప్తి, ముందస్తు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పారిశుధ్య చర్యలు, ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదు కాకుండా ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఇండ్లల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు, చికెన్ గున్యా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. ఇంటి చుట్టూ ఫ్రెష్ వాటర్ నిల్వ ఉండటం వలన దోమలు లార్వా వృద్ధి చెంది ఈ దోమల కాటు ద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపిస్తుందని అన్నారు. పగటి పూట దోమకాటు ద్వారా డెంగ్యూ వ్యాపిస్తుందని అన్నారు. నీరునిల్వ లేకుండా చూడాలని అన్నారు. చెత్త డబ్బాలు కూడా ఖాళీ చేసి శుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమల ద్వారా డెంగ్యూ మలేరియా, విష జ్వరాలు, బోదకాలు వ్యాపిస్తాయని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. కృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా. శశి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్

**గద్వాల టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి అనంతరం చేనేత పెన్షన్లు మరింత పారదర్శకంగా, సులభంగా లబ్ధిదారులకు అందించే విధంగా పోస్టల్ శాఖ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని అమలు చేస్తూ, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, సబ్ పోస్టుమాస్టర్ల 84 మందికి బయోమెట్రిక్ పరికరాలు, స్మార్ట్‌ఫోన్లను కలెక్టర్ అందజేశారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి ఎలాంటి అవాంతరాలు లేకుండా చేనేత పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న మార్గాలను బాగు చేయాలి : బిజెపి నాయకులు

**ఉప్పునుంతల, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండలంలో ఇటీవల వెడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు మార్గాలను వెంటనే బాగు చేయాలని సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మొల్గర గ్రామ సమీపంలో దెబ్బతిన్న కాజ్ వే ను బాగు చేయాలని, అదే విధంగా మామిళ్ళపల్లి, దాసర్ల పల్లి మార్గంలో దెబ్బతిన్న చీకటి వాగును వెంటనే బాగు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ మాట్లాడుతూ మండలంలో వెంటనే దెబ్బతిన్న మార్గాలను బాగు చేయాలని, ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉండకుండా వెనువెంటనే బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొల్గర సమీపంలో ఉన్న దుందుభి వాగులో వెంటనే హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీతో పాటు రేణయ్య, సురేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మొగిలి చందు, మొగిలి అంజి, సాయిబాబుయాదవ్, శివ, శంకర్, పరుశ రాములు, గణేష్, మహేష్, చిన్న పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయొద్దు

◆ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలయ్యేవరకు ఉద్యమిస్తూనే ఉంటాం

◆ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**రాజాపూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేంతవరకు ఉద్యమిస్తూనే ఉంటామని బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్, పలువురు బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాజాపూర్ మండల తహసీల్దార్ రాధాకృష్ణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గద్దెనెక్కేందుకు చేతకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. మహిళలకు ఇస్తానన్న మహాలక్ష్మి పథకం ఏమైందని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు తులం బంగారం ఇస్తానని నేడు ఆ హామీని నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**దేవరకద్ర, ఆగస్టు 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 1కోటి 10లక్షల నిధులతో ఆర్వోబి సర్వీస్ రోడ్డు నిర్మాణానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం మహబూబ్ నగర్, రాయిచూర్ రోడ్డు నుండి మున్సిపాలిటీ పట్టణంలోకి వెళ్లే సర్వీస్ రోడ్డు నిర్మాణానికి, రాయచూర్ వైపుసబ్ వర్క్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ముందు గా దేవరకద్ర మండల నాయకులు, కార్యకర్తలు, కలిసి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి శాలువతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. అనంతరం దేవరకద్ర మండలానికి సంబంధించిన లబ్ధిదారుడు సందీప్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవర కద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కొండ గోవర్ధన్ రెడ్డి, కొండ అంజన్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. జవహర్, రఘువీర్ వర్మ, కురుమన్న, మున్సిపాలిటీ కమిషనర్‌నరేష్‌బాబు, ఈవోసీతానాయక్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ కృష్ణయ్య, దేవరకద్ర మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల గురించి కలెక్టర్ ఆరా

◆ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి : నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

◆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**దామరగిద్ద, ఆగస్టు25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైరిస్క్, నాన్ ప్రైమీ, ప్రైమి, ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈడీడీ క్యాలెండర్‌లో పూర్తి వివరాలు వాటి సంఖ్యలతో సహా నమోదు చేయాలన్నారు. ఆస్పత్రి లో జరిగే ప్రసవాల వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలోరోజువారి ఓపీ వివరాలను అడిగి ఎక్కువగా ఎలాంటి రుగ్మతలతో వస్తున్నారని డాక్టర్‌ను ప్రశ్నించగా రోజూ 100 నుంచి 120 మంది వివిధ రకాల రుగ్మతలతో వస్తారని కలెక్టర్‌కు తెలిపారు. ప్రస్తుతం ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారితో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేసుకుని ఆసుపత్రి బయట బస్సు కోసం ఎదురు చూస్తున్న ఓ వృద్ధురాలిని గమనిం చిన కలెక్టర్ ఆ వృద్ధురాలికి ఎలాంటి వైద్య పరీక్షలు చేశారని లోపల ఉన్న వైద్యురాలిని బయటికి పిలిచి మరీ వాకబు చేశారు. వృద్ధురాలికి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో సాయి లక్ష్మి, డా. ఐశ్వర్య తదితరులు ఉన్నారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



రైతుల పక్షాన వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**లింగాల ఆగస్టు25 ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి మండల ఎన్నికల ఇంచార్జీ వరికుప్పల ఆంజనేయులు, మండలధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. సోమవారం లింగాల మండల కేంద్రంలో రైతులు ఎదురుకుంటున్న సమస్యలపై రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ తిర్పతమ్మకు బిజెపి మండల ధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎన్నికల ఇంచార్జీ వరికుప్పల ఆంజనేయులు, గువ్వని నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగానికి యూరియా, ఎరువుల సరఫరాలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు రోడ్లపైకి ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతాంగానికి ఎరువులు సమయానికి అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం యూరియా, ఎరువులను రైతులకుఅందుబాటులో ఉంచి సకాలంలో అందజేయాలని కోరారు. మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉన్నతాధికారులకు నివేదికను తెలిపి రైతుల సమస్యలను పరిష్కరించాలని బిజెపి నేతలు కోరారు. బిజెపి ప్రభుత్వం రైతుపక్షాన ఉండి పోరాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ అఖిల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణుచారి, మండల ప్రధాన కార్యదర్శులు శవ్వ సైదులుయాదవ్, కోళ్ళ శ్రీనివాసులు, బీజేవైఎం మండల అధ్యక్షులు సాయిసాగర్, హేమంత్, శంకర్, మహేష్, రాములు శ్రీశైలం, చందు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో రూ.26.60 లక్షలతో చేపట్టే గ్రౌండ్ లెవలింగ్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులకు సంబంధించిన నిధులను యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట క్రీడలకు, క్రీడాకారులకు నిలయమని, ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో తమ క్రీడా ప్రతిభనుచాటారని తెలిపారు. క్రీడల శాఖ మంత్రిగా మన జిల్లాకు చెందిన డా. వాకిటి శ్రీహరి ఉన్నారని, రాబోయే రోజుల్లో క్రీడలకు మహర్దశ వస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, పీఆర్ ఈ. ఈ హీర్యానాయక్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, డివైఎస్‌ఓ వెంకటేష్, పిడి సాయినాథ్ బాలరాజ్ అక్తర్ పాషా, దత్తు రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సలీం నగర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఖో ఖో ఆడిన ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి మైదానంలో పాఠశాల విద్యార్థినులతో కలిసి ఆటవిడుపుగా సరదాగా కాసేపు ఖో ఖో ఆట ఆడి విద్యార్థినిలలో ప్రోత్సాహన్ని నింపారు ఆటలో క్రీడా స్ఫూర్తిని చాటిన ఎమ్మెల్యే చివరి వరకు అవుట్ కాకపోవడం గమనార్హం.

## గణేష్ పండగ వేళల్లో వాలంటర్లే పోలీసులుగా వ్యవహరించాలి

■ అచ్చంపేట సిఐ నాగరాజు




సమావేశంలో అచ్చంపేట సిఐ నాగరాజు, ఎస్సై వెంకటేశ్వర్లుగౌడ్

**లింగాల, ఆగస్టు 25 ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చంపేట సిఐ నాగరాజు అన్నారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులకు వినాయక చవితి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అచ్చంపేట సిఐ నాగరాజు మాట్లాడారు. గణేష్ మండపాల దగ్గర కరెంట్ సరఫరా కొరకు నాణ్యమైన వైర్లను వినియోగించుకోవాలని సూచించారు. మండపాలను నాణ్యమైన కర్రలతో దృఢంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. గణేష్ ఆవరణలో పూజ, నిమజ్జనం సమయంలో డిజె సౌండ్ అనుమతి లేదని, తక్కువ సౌండ్ వచ్చే బాక్సులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. డిజె సౌండ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల గుండె పోటు, చిన్నపిల్లలకుప్రమాదకరంగా ఉంటుందని అందుకే అనుమతి లేదన్నారు. నిమజ్జనం సమయంలో వాలంటర్లే పోలీసులుగా వ్యవహరించి ఏలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. నిమజ్జనం చివరి రోజున మద్యం సేవించి చెరువులోకి వెళ్ళకూడదని, అదే విధంగా ఈత రాని వాళ్ళను చెరువులోకి పంపకూడదని ఒకవేళ జరగరానిది జరిగితే అది నిర్వహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాత్రి సమయంలో 10 గంటల తర్వాత సౌండ బాక్స్‌లకు అనుమతి లేదన్నారు. ఐక్యతతో సోదర భావంతో వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, రాజునాయక్, ఉల్లంగోడ్ల రాజు, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలు నాటి..

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎంఈఓ



విద్యార్థులతో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు

**నర్వ, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఔషధ మొక్కలు నాటండి ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడండి మండల విద్యాధికారి బి. రామ్ రెడ్డి కోరారు. సోమవారం నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం" లో భాగంగా ఏర్పాటు చేసిన మెడిసినల్ గార్డెన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్‌లను మండల విద్యాధికారి బి. రామ్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠశాల నిధులతో పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఈ కిచెన్ గార్డెన్ నిర్వహణను సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులే చూసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఎర్త్ లీడర్స్‌గా ఉన్న విద్యార్థులు మెడిసినల్ ప్లాంట్స్ గురించి అతిథులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిజిఆర్ చైర్మన్ కే. లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకి ఎన్నో రకాల కాలుష్య కారకాలతో కలుషితం అవుతున్న పర్యావరణాన్ని కాపాడుకోవటంకోసం మనమందరం మొక్కలు నాటడం, వాటిని సంరక్షించటం చేయాలనే ఉద్దేశ్యముతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఇంతమంచి కార్యక్రమం చేసేందుకు అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఇది ఏ ఒక్కరి సొంత కార్యక్రమం లాగా అనుకోకుండా ప్రతి ఒక్కరూ భవిష్యత్ తరాలకు అందిస్తున్న వారసత్వంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, మన్యం, యం. మల్లేష్, ప్రకాష్, శ్రీశైలం, రాజు, శ్రీనివాసులు, మురళి ప్రసాద్, అబ్దుల్ సలీం, సురేష్, విజయలక్ష్మి, స్నేహ, స్వరూప విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి: సిపిఎం డిమాండ్




**నారాయణపేట, ఆగస్టు25 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణ కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణను పూర్తి చేసి బీసీల సామాజిక స్థితిగతులను అధ్యయనం చేసి, రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రానికి నివేదిక పంపిందని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి అగ్రవర్ణాలపై ఉన్న ప్రేమబీసీల పట్ల లేదని, అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పటికీ బీసీలకు అన్యాయం చేస్తోందనిఅన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తరువాత వారిని విస్మరిస్తోందని ఆరోపించారు. ధర్నాకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. పార్టీ నాయకులు కే. కాశప్ప, శివకుమార్, శ్రీనివాస్, మహేష్, అశోక్, నర్సిములు, మల్లేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో నేడు బోనాల పండుగ

**భూత్పూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణంలో ముందెన్నడూ లేని కనీవినీ ఎరగని రీతిలో మంగళవారం బోనాల ఉత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తెలిపారు. ఇందు కోసం భాగ్యనగరం నుంచి ప్రత్యేకంగా పోతరాజులను రప్పిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి వేషధారణలు, డప్పుల కళాకారులచే ప్రత్యేక ఆటపాటలు, పరమశివుడి వేషధారణలతో ఆఘోరాల నాట్యాలేర్పాటు చేసినట్లు నవీన్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల నుంచే బోనాల ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ముందెన్నడూ లేని విధంగా బోనాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలను తిలకించి ఆనందించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తెలిపారు.

## ప్రభుత్వ టీచర్ సస్పెండ్?

**పెబ్బేరు, ఆగస్టు25 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ సస్పెండ్ అయినట్లు విశ్వసనీయ వర్గాల మేరకు తెలిసింది. ఆ టీచర్ తన బంధువైన ఓ వ్యక్తిపై కొందరు కిరాయి గూండాలతో హత్యాయత్నం చేయించడంతో కేసునమోదై రిమాండుకు సైతం వెళ్లివచ్చినట్లు తెలిసింది. రిమాండుకు గురైన టీచరు విధుల్లోకి ఎలా వెళ్తారని బాధితుడు కలెక్టరుకు ఫిర్యాదు చేయగా ఈ నెల మొదటి వారంలోనే జిల్లా విద్యాధికారి ఆ టీచరును సస్పెండ్ చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆయన సస్పెండ్ అయినట్లు అటు స్కూల్ హెచ్ఎం కాని, ఎంఈవో కాని పబ్లిష్ చేయలేదు. అయితే ఈనెల 21న బాధితుడు సమాచారహక్కు చట్టం కింద సదరు టీచర్‌పై ఎలాంటి చర్యలు తీసుకున్నారని వివరణ కోరగా ఈ విషయం బయటకి పొక్కింది. దీనిపై పెబ్బేరు ఎంఈవో జయరాములును వివరణ కోరగా తనకేమీ తెలియదని, ఆ ఉత్తర్వులు వచ్చిన విలేకరులు ఫోన్ చేసి అడుగుతుంటేనే తెలుస్తోందని మాట దాటవేశారు. ఇక ఈవిషయమై స్కూల్ హెచ్ఎంను ఫోనులో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## హామీలు అమలు చేయలేకే ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి భాగం..

విసిరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ మనుగడ కోసం దొంగ ఓట్ల రాగం అందుకుందని, ఇక్కడ దొంగ ఓట్లు ఉంటే.. మీరు కూడా దొంగ ఓట్లతో గెలిచినట్లే.. కదా అన్నారు. దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్లున్నది కాంగ్రెస్ వాలకం అంటూ చురకలు అంటించారు. ఎన్నికలకు ముందే ఓట్ల.. నోట్ల లెక్కలు తేలాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయి మతి భ్రమించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. అటు రేవంత్ రెడ్డి.. ఇటు ఇంచార్జ్ మీనాక్షి మధ్య మహేశ్ కుమార్ నలిగిపోతు నాట్లున్నాడని, అందుకే ఏం మాట్లాడుతున్నాడో ఆయనకు తెలియడం లేదన్నారు. దేవుడి పేరు చెప్తే తప్పా..? దేవుడు, ధర్మం గురించి మాట్లాడితే తప్పు..? బిచ్చం అడుక్కున్నట్లా..? మీరు దేవుళ్ళ గురించి మాట్లాడకండి, ధర్మం గురించి మాట్లాడకండి మీరు ఇంకేదైనా మాట్లాడండి దేవుళ్ళ గురించి మాట్లాడితే బిచ్చగాళ్లు అనడం అంతే ప్రజల మనోభావాలు దెబ్బ తీయడం కాదా ఇలాంటి పిచ్చి మాటలు మానుకోకపోతే మీకు బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఖబడ్దార్ అంటూ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అంటేనే కుల రాజకీయం అని, మీకు కులం పేరు చెప్పకుండా ఓట్లడిగే దమ్ముందా..? అంటూ ప్రశ్నించారు. మాట్లాడితే బీసీలకు 42 రిజర్వేషన్‌లు అంటున్నారు కదా.. మహేష్ కుమార్ ముందు ఆయన పార్టీ లో సీఎం పదవి తెచ్చుకోవాలని హితవు పలికారు. చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒక జాతీయ పార్టీ గా కాంగ్రెస్ పూర్తిగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, కేవలం మనుగడ కోసమే బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు.

**భారీగా చేరికలు:** అనంతరం మక్తల్‌కు చెందిన పలువురు నాయకులు పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈమేరకు ఆమె వారికి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నీరజ్, లక్ష్మణ్ గౌడ్, సంధ్య ఆంజనేయులు, రాజేంద్ర కుమార్, మహేష్ కుమార్ గౌడ్, నర్వ మండలానికి చెందిన చాకలి బుజ్జన్న, గుర్లపల్లి వెంకటేష్, పెద్ద రాములు, నక్క కుర్మన్న తో పాటు ఉందెకోడ్ గ్రామానికి చెందిన మరో 30 మంది కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**లింగాల, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండలంలోని మల్లోనిచెరువు గ్రామానికి చెందిన కాట్రావత్ కిషన్ ఇటీవల మృతి చెందాడు. 2006, 2007 సంవత్సరంలో పదవ తరగతిలో స్నేహితుల అందరితో కలిసి చదువుకున్నాడని మృతి చెందిన విషయం తెలుసుకుని ఆదివారం మిత్రబృందంతో గ్రామానికి వచ్చి మృతుని కుటుంబానికి రూ. 61వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు కిషన్ అప్పాయిపల్లి, సిద్దాపూర్, కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాడని, అందరితో కలిసమెలిసి ఉండేవాడని తోటి మిత్రులు తెలిపారు. ఇంతలోనే మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.

## భూ కబ్జా నివేదికపై రెవెన్యూ అధికారుల చర్యలేవి?

◆ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**కృష్ణ, ఆగస్టు 25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా, కృష్ణ మండల పరిధిలోని ప్రభుత్వ అసైన్డ్ భూములు గతంలో జరిగిన అక్రమాలపై, ప్రస్తుతం ఆ భూములపై జరిగిన అక్రమాల పట్ల తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి మండల బిజెపి శాఖ తరుపున మండల తహసీల్దారు శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కృష్ణా నది తీర ప్రాంతమైన మండల పరిధిలోని మురహరదొడ్డి మరియు గురజాల గ్రామాల్లో 1988లో ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన అసైన్డ్ భూముల్లో, గతంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని, గురుజాల గ్రామంలో గల సర్వేనెంబర్ 24 మరియు మురహరదొడ్డి గ్రామంలో సర్వే 169లో గల ప్రభుత్వ భూమిని 1997లో అప్పటి రెవెన్యూ అధికారులతో కలిసి, డబ్బు పరపతితో ఉమ్మడి ఆంధ్ర మాజీ ఐజి పోలీసు అధికారులను ఉపయోగించి రికార్డులు తారుమారు చేశారని ఈ ప్రాంతానికి చిందని స్థానికేతరులైన తమ బినామీలకు పట్టా ఇప్పించారని మెమొరండంలో రాసుకొచ్చారు. అసలైన నిరుపేద రైతుల పొట్ట గొట్టి కోట్లకు కోట్లు కూడా కట్టుకుంటున్నారని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని విచారణ జరిపి త్వరలో నిజమైన నిరుపేద రైతులైన బాధితులకు యాజమాన్య హక్కులు (పట్టాదారు పాసుబుక్కు జారి) కల్పించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సమస్యను అధికారులు విస్మరించి నట్లయితే బాధిత నిరుపేద రైతులతో మమేకమై బిజెపి ఉమ్మడి మండల శాఖ తరపున ఉద్యమిస్తామని మెమొరండం ద్వారా అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లెనర్సప్ప, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మండల ప్రధాన కార్యదర్శిలు దండు రాఘవేంద్ర, కరిమని తిమ్మప్ప, ఉపాధ్యక్షులు డికెకిష్టప్ప, వడ్లమారెప్ప, గుంతల హనుమంత రాయ, మండల కార్యదర్శిలు గురువు మల్లేష్, సి. మాదేవ్, కట్ల తాయప్ప, జమ్మేర్ నర్సింగప్ప, ఖాన్ దొడ్డి ఆంజనేయులు, శక్తి సింగ్, బి శంకరప్ప, చిట్టి సురేష్, బిలారం శశిధర్, బుర్ర తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు